


అక్కా! పాలూ!! పాల కుర్రాడికేకతో .........

నాకు మెలకువ వచ్చింది. పాలకుర్రాడు వచ్చినాడంటే గడియారంవంక చూడాల్సిన పనిలేదు. ఆరయి ఉంటుందనే లెక్క! తలుపుతీసి పాలుపోయించుకుంటూనే ఎదురింటివైపు చూశాను.

అప్పటికే సీత ఇంటిముందు అందమైన ముగ్గువేసి ఉంది. "ఎంతబాగేసింది" అనుకుని ముగ్గువైపు చూస్తుండగానే, ఇంట్లోంచి చంకలో బిందెతో బయటికొచ్చింది సీత. ఈ వేళకే తలస్నానం చేసి, పొడవాటి వెంట్రుకలను జారుముడేసి, ముడికి కొన్ని మల్లెపూలు చుట్టి, ముఖానికి పసుపురాసి, పెద్ద బొట్టుపెట్టి, కళ్ళకి కాటుక దిద్ది, కొత్త చీరకట్టుకుని ఎంతో అందంగా ఉంది సీత.

నన్ను చూస్తూనే నవ్వుతూ - "ఎప్పుడొచ్చినావక్కా!" అంటూ పలకరించింది.

"రాత్రి ...... సీతా!" అన్నాను. అలా అంటూ ఉండగానే 'అమ్మా పాలూ!" అంటూ పిల్లలిద్దరూ ఊరంతా వినబడేటట్లు గట్టిగా అరిచారు. అంతే, పాలగిన్నెతో వంటింట్లోకి పరిగెత్తేను.

గ్యాస్‌స్టౌ వెలిగించి పాలగిన్నెను స్టౌమీద ఉంచాను. పాలగిన్నెవైపు చూస్తున్నానేకానీ నా ఆలోచనలన్నీ సీత గురించే .......

నేను మూడు రోజులు ఊరికి పోయివచ్చేటప్పటికి సీతలో ఎంత మార్పు వచ్చింది! మూడేళ్లగా సీతను చూస్తున్నాను. ఎన్నడూ సీత ముఖంలో ఇంత కళ చూడలేదు. ఎప్పుడూ ఏదో దిగులుతో ఉన్నట్లు కనిపించేది. పైగా ఇరుగూ పొరుగు వాళ్లతో మాట్లాడదు. ఇల్లు అద్దెకిచ్చిన ఆమెతో కూడా మాట్లాడేది కాదు. ఎప్పుడైనా నేనై నేనే మాట్లాడిస్తే పొడిపొడిగా రెండు మాటల మాట్లాడేది.

"ఏమిటి సీతా! ఎవ్వరితోనూ మాట్లాడకుండా ఉంటావు ?" అంటూ నేనే కొంచెం చనువుగానే అంటూ ఉండేదాన్ని ఎప్పుడయినా.

"ఏమోనక్కా ! నా మనసేమీ బాగుండదు. ఇంట్లో గొడవలతో నామీద నాకే తక్కువ భావం .... అందువల్ల ఎవ్వరితోనూ మాట్లాడాలనిపించదు." అనేది.

"ఇంట్లో గొడవలు అందరికీ ఉన్నవే కదమ్మా! అట్లా నలుగురితో కలసి మెలసి ఉంటేనే, నీకూ మనసు బాగుంటుంది." అనేదాన్ని.

పాలు పొంగుతూ ఉంటే స్టౌను ఆర్పేశాను.

పిల్లలిద్దర్నీ తయారు చేసి, పాలు కాసి ప్రయివేటుకు పంపించాను.

బండెడు అంట్లు తోమానో లేదో 'సుశీలా! కాఫీ!" అంటూ మావారు కేకపెట్టారు.

"తెస్తున్నానండీ!" అంటూ కేకపెట్టేసి, రెండునిమిషాల్లో కాఫీ తయారు చేసుకుని జానెడు గ్లాసుకు పోసుకుని మంచం దగ్గరికి పోయాను. మావారు గుర్రుపెట్టి నిద్ర పోతున్నారు. 'ఏమండీ కాఫీ!" అంటూ ఆయన్ని కుదుపుతూ లేపాను. లేచికూచున్నారు.

'ఇప్పుడేకదా కాఫీ అంటూ కేకపెట్టారు అంతలోనే గుర్రుపెడుతున్నారు'. అంటూ కాఫీ అందించాను.

'ప్రయాణ బడలిక మరి' అన్నారు ఆవులిస్తూ.

'అయ్యో పాపం ! మీకు మాత్రమేనా బడలిక, మాకులేదా'? ఎంతయినా మగమహారాజులుకదా ! ఏమన్నా సరిపోతుంది. 'వస్తానయ్యా ఇంట్లో చాలా

పనుంది. అంటూనే అక్కడినించీ వెళ్లిపోయినాను.

* * *

పన్నెండు గంటలయింది .........

ఇల్లంతా దుమ్ముదులిపి, బండలన్నీ కడిగి, వంటకూడా పూర్తి చేసేటప్పటికి బాగా అలసిపోయాను. మంచం మీద నడుం వాలుద్దామనుకుంటూ ఉండగానే తలుపు కొడుతున్న శబ్దమయింది. "గడియపెట్టలేదు లోపలికి రా సీతా?! అన్నాను.

"అబ్బా! ఎంత బాగా కనుక్కున్నావక్కా" అంటూ నవ్వుతోంది సీత లోపలికివస్తూ.

అర్ధగంట నుంచి నీకోసరం చూస్తూనే ఉన్నాను. నీవు వస్తావని .... నాపనికూడా అయిపోవచ్చింది లేమ్మా! కూచో వస్తాను" అంటూ మంచం చూపించాను.

అంటూ ఏదో అనబోయింది.

"అయ్యో! అంటావెందుకూ వాడికేమన్నా ఇద్దరు ముగ్గురు ఆడపిల్లలా ఒక్కగానొక్క ఆడపిల్లేకదా! అయినా, ఆడపిల్ల తక్కువేమీ, మగపిల్లాడి ఎక్కువేమి ..... ఈ కాలంలో ఆడపిల్లలె నయం సీతా! తల్లిదండ్రులంటే ప్రాణంగా చూసుకుంటారు."

"ఏమోనక్కా! మంచి మొగుడు దొరికితే ఫర్వాలేదు నీవు అన్నట్లుగానే తల్లదండ్రుల్ని బాగ చూసుకొంటారేమో ..... నా పరిస్థితి చూడు మా అమ్మానాన్నకి ఒక్కగానొక్క కూతుర్ని, ఎంతో అల్లారు ముద్దుగా పెంచినారు, దాదాపు పద్దెనిమిదేళ్ళు ఏకష్టమూ లేకుండా పెరిగినాను. నా దురదృష్టం నాకు ఇట్లా భర్త దొరకడం ఆయనకు ఆ ఉంచుకున్న దాని మీదే ప్రాణమంతా!" అంటూ బాధగా మొహం పెట్టింది.

"అవును సీతా! కొత్త చీరలా ఉందే .... ఏం ఈ రోజు కట్టుకున్నావు ? ఏమిటి విశేషం? పండగలూ పబ్బాలు ఏమీలేవుగా ..... చాలా బాగుందమ్మా ఈ చీర !" అలా టాపిక్ మార్చాను. సీత మొహం వెలిగిపోయింది.

"పెళ్లి రోజా ...." అన్నాను.

"అదేంకాదక్కా మా ఆయనకి అయ్యప్పమాల' వేయించినాను".

"మళ్ళీనా!" అన్నాను.

"అవునక్కా !" అయ్యప్పస్వామి దయతో ఈసారన్నా ఆయన మనసు మారుతుందని ఆశ ..... అందుకే, చానా నిష్టతో నేనుకూడా పూజలు చేస్తున్నానక్కా, ఇంక ఆ ముండవైపు కన్ను ఎత్తి చూడడని అనిపిస్తా ఉంది." మీ వారు వచ్చేటయిమయిందికదక్కా నేను వస్తాను మరి?" అంటూండగానే మావారు రానే వచ్చారు.

సీత వెళ్ళిపోయింది.

"సుశీ! తొందరగా వడ్డించు ఆఫీసులో చాలా పని ఉంది", అంటూనే బాత్‌రూమ్‌లోకి వెళ్ళారు. రెండు నిమిషాల్లో ముఖంతడి వత్తుకుంటూ, కంచం ముందు కూచున్నారు.

"ఎప్పుడూ తొందరే - ఏరోజు తీరిగ్గా ఉన్నారనీ ........ " అంటూనే వడ్డించాను.

ఆత్రంగా భోజనం చేస్తున్నారు.

"సీత భర్తకి అయ్యప్పమాల వేయించిందండి పాపం ....... ఇది మూడో సారేమో! అన్నాను.

"అవును ........ పొద్దున్న ఆఫీసుకు పోయేటప్పుడు నల్లబట్టల్లో కనిపించాడు 'ఆ మనిషికి ఎన్నిసార్లు మాలవేయించినా, అంతే - కుక్కతోక వంకర...."

"మాలవేసుకోడానికి సంతోషంగా ఒప్పుకున్నాడంట సీత భర్త" అన్నాను. మరికాస్త అన్నం వడ్డించి చారు పోస్తూ.

"అయ్యో! అంటావెందుకూ వాడికే మన్నా ఇద్దరు ముగ్గురు ఆడపిల్లలా ఒక్కగానొక్క ఆడపిల్లేకదా! అయినా, ఆడపిల్ల తక్కువేమీ, మగపిల్లాడి ఎక్కువేమి ..... ఈ కాలంలో ఆడపిల్లలే నయం సీతా! తల్లిదండ్రులంటే ప్రాణంగా చూసుకుంటారు."

'ఫర్వాలేదులేక్కా నేనేమన్నా కొత్తదాన్నా' అంటూనే నాతోపాటూ వంటింట్లోకి వచ్చింది. పీటవేసుకుని కూచుంది.

పప్పుకు తిరగమోత పెట్టేందుకు ఆవాలూ, జీలకర్రా, కరివేపాకూ సిద్ధం చేసుకుంటూ ఉన్నాను.

"నాలుగు రోజులు నీతో మాట్లాడక పోతే ఎన్నో రోజులైనట్లు ఉందక్కా!" అంది సీత.

"అవునా" అన్నాను. నవ్వుతూ

'ఊరులో అందరూ బాగున్నారాక్కా!'

"ఊఁ... బాగున్నారు ...... మా తమ్ముడికి ఆడపిల్లపుట్టింది. ఎంతబాగుందో ..... పెద్దపెద్ద కళ్ళు దానివి" అన్నాను.

"అయ్యో! ఆడపిల్లా ........"

"ఎందుకొప్పుకోడూ...... ఆ నలభై రోజులూ హాయిగా ఉంచుకున్నామెతో గడపచ్చు కదా అని అతని ప్లాన్! అతనికి మాలవేసుకుంటేనే మేలు! ఎందుకంటే బార్య ఏమీ అనదు, పైగా భర్తని, భర్తగా కాకుండా దేవునిగా చూస్తూ పూజలు చేస్తుంది! మిగతా రోజుల్లో అయితే ఎప్పుడూ గొడవలేకదా! ఇది మంచి అవకాశం అతనికి" అన్నారు ఆయన.

"పాపం! సీత అమాయకురాలండీ భర్తని మంచి మార్గంలో పెట్టాలని ఆ అమ్మాయి తాపత్రయం!"

"అది కాదు సుశీ! ఆ మనిషి ఎట్లానూ మారడు. ఆ కనిపించని దేవుళ్ళ కోసం అంతంత డబ్బు ఖర్చు పెట్టేకన్నా ఆ పిల్లల పేరిట ఇంత డబ్బు రికరింగు




కోప్లీ కుటుంబ చిత్రం

**18**వ శతాబ్దానికి చెందిన ప్రముఖ అమెరికన్ కళాకారుడు జాన్ సింగిల్‌టన్ కోప్లీ. కోప్లీ తన జీవితాన్ని బోస్టన్‌లో ప్రారంభించాడు. 1775 వరకు లండన్‌లో కోప్లీ తన జీవితాన్ని గడిపాడు. కోప్లీ ఒక ఏడాది పాటు ఇటలీలో చదువుకొని తిరిగి లండన్ వచ్చి తన కుటుంబంతో జీవనం ప్రారంభించాడు. అలా లండన్‌కు తిరిగి వచ్చిన అనతి కాలంలోనే ఈ 'సామూహిక చిత్రాన్ని' కోప్లీ గీశాడు. శ్రీమతి కోప్లీ, ఆమె తండ్రి చుట్టూరా చిన్నారి కోప్లీలు వున్న ఈ చిత్రం అరుదైనది, అందమైనది. కోప్లీ తన జీవిత ప్రయాణంలో అనేక మలుపులను చవిచూశాడు. బోస్టన్‌లో గడిపిన జీవితానికి భిన్నంగా వుండే పరిస్థితులను కోప్లీ ఇంగ్లాండ్‌లో ఎదుర్కొన్నాడు. 'కోప్లీ కుటుంబ' దృశ్యం అతని పాత, కొత్త శైలులను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. కోప్లీ మామగారి వదనం, చేతులు చిత్రం మూల నవున్న సుందరమైన బొమ్మ అన్నీ అందమైన వాస్తవాన్ని ఒకదాన్ని మన కళ్ల ముందుంచుతాయి. కోప్లీ భార్య, పిల్లల బొమ్మల చిత్రీకరణలో కూడా మనకి ఇది గోచరిస్తుంది. ప్రతిష్టాకరమైన రాయల్ అకాడమీ సభ్యుడిగా ఎన్నికైన కోప్లీ చివరకు అప్పుల పాలు కావడంతో అతని జీవిత చరమాంకం విషాదంగా ముగిసింది.

డిపాజిట్టు చేస్తే చదువులకో, ఉద్యోగాలకో ఉపయోగపడుతుంది కదా!

"ఇది మరీ బాగుంది. ఎవరి నమ్మకం వాళ్లది. భర్త ప్రవర్తన మారితే, తన సంసారం అందరి సంసారాల్లాగా సుఖంగా, సంతోషంగా ఉంటుందని సీత తాపత్రయం" అన్నాను.

ఆయన భోజనం చేసి, ఐదు నిమిషాలు రెస్టు తీసుకుని ఆఫీసుకి బయల్దేరారు.

'వచ్చేటప్పుడు, కాఫీ పొడి తీసుకుని రండి' అని చెప్పేసి తలుపు వేసుకుని కాసేపు మంచంపై నడుం వాల్చాను.

* * * *

సాయంత్రం ఐదున్నర అవుతుంది. అప్పటికి ఇంకా మా వారు ఆఫీసునించి రాలేదు. పిల్లలిద్దరూ ఇంట్లోనే ఆడుకుంటూ ఉన్నారు. నేను కాఫీ తాగుతూ కూచుని ఉన్నాను బయటి గదిలో.

'అమ్మా! అమ్మా! హరి వాళ్ళు రేపు అయ్యప్పపూజ చేస్తున్నారంటమ్మా మనం పోదామా! అనడుగుతున్నాడు బాబుగాడు.

"వద్దురా మనల్ని పిల్వలేదు కదా...... పిల్వకున్నా మనం పోకూడదు" అంది దీపిక. ఎనిమిదేళ్ళ వయస్సులోనే పెద్ద ఆరిందలా మాట్లాడుతోంటే నవ్వు వచ్చింది నాకు. అంతలోనే ఎప్పుడు వచ్చిందో సీత -"మిమ్మల్ని పిల్వకుండానే పూజ జరుపుతామా బుజ్జీ. రేపొద్దున్నే స్నానాలు చేసి తయారయి వచ్చేయండి! అక్కా! నీవు కూడా తొందరగా పని ముగించుకుని రాండక్కా! మీ వారిక్కూడా చెప్పండి. అందరికి రేపు మా ఇంట్లోనే భోజనాలు." అని పాఠం ఒప్ప జెప్పి వెళ్ళిపోతుంటే..

"ఉండు సీతా కాఫీ తాగి పోదువు" అంటూనే వంటింట్లోకి వెళ్ళి ఫ్లాస్కులోంచి కాఫీని కప్పులోకి పోసుకుని తీసుకు వచ్చాను.

"ఎందుకక్కా!" అంటూనే కాఫీ కప్పు అందుకుంది సీత.

* * * *

పిల్లలిద్దరితో నేను సీత వాళ్లింటికి వెళ్ళేటప్పుడికే ముందు గది అంతా అయ్యప్ప భక్తులతో నిండిపోయింది. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ నినాదాలతో దద్దరిల్లి పోతోంది ఆవరణమంతా. పెరట్లోంచి మధ్యలోకి చేరుకున్నాం. సీతా ఇంకా వాళ్ల బంధువులు ఎవరో పది మంది దాకా ఆడవాళ్ళు ఉన్నారు. సీత నవ్వుతూ చాప వేసి కూచో బెట్టింది మమ్మల్ని.

బయట గదిలోకి దృష్టి సారించాను. "హరి హరతనయా అయ్యప్ప" అంటూ భక్తి పారవశ్యంతో భక్తాదులంతా పాట పాడుతున్నారు. దేవుని గదిని ఎంతో బాగా అలంకరించారు. మెట్లు మెట్లుగా ఉన్న నల్లని చెక్కతో చేసిన పీఠాన్ని రెండు వైపులా పండ్లతోనూ, పూలతోనూ అలంకరించి పీఠం మీద అయ్యప్ప ఫోటోని ఉంచి శబరిమలలో ఎట్లా అలంకరించారు? లేత కొబ్బరి ఆకులతో. గంట తర్వాత పూజ ముగించి అందర్నీ ప్రసాదం తీసుకోవలసిందిగా 'గురుస్వామి'చెప్పేసరికి అందరూ వరసగా పూజగదిలోకి పోయి దేవునికి దండం పెట్టుకుని ప్రసాదం తీసుకుని వస్తున్నారు. భోజనం ముగించుకుని మేము ఇంటి కొచ్చేసరికి మధ్యాన్నం ఒకటిన్నరయ్యింది.

* * * *

ఆ రోజు గణేశుడు గుడిలో సీత భర్తకి ఇరుముడి వేస్తారట. రమ్మని పట్టు బట్టితే వెళ్లాను. ఇరుముడి వేసుకున్నాక అక్కడ నుంచీ అట్లే బస్సు ఎక్కి శబరిమలకు పోతారట.

మేము గణేశ గుడికి చేరుకునే టప్పటికే ఏభై అరవై మందిదాకా అయ్యప్ప స్వాములున్నారు..... స్వాముల బంధు మిత్రులంతా అక్కడ ఉండడం వలన గుడిలో కోలాహలంగా ఉంది. బంధు మిత్రులంతా స్వాముల కాళ్ళకి

మొక్కుతున్నారు. నేను దూరంగా ఉండి గమనిస్తున్నాను. ఎవరి భక్తి వాళ్ళది మరి! నా పక్కనున్నామె ఎవరితోనో చెబుతోంది - 'ఇరుముడి అంటే దేవుని రూపమట. అందుకే ఇరుముడి మూటను ఎక్కడా కిందపెట్టకూడదట. దేవుణ్ని దర్శించేంత వరకూ తలపైనే ఉంటుందంట. శబరిమలకు వెళ్లలేని భక్తులు కొంతమంది ఇరుముడిలో ముడుపుగా డబ్బు. కొత్త బట్టలు ఉంచుతారట. ఆ బట్టల్ని స్వామిదగ్గర ఉంచి తీసుకు వస్తారట. వాటిని ధరిస్తే మంచిదట. " అందాక విన్నామె చేతుల్ని జోడించింది. అది భయమో భక్తో తెలీలేదు నాకు. ఇరుముడి కార్యక్రమం ముగిసేసరికి మధ్యాహ్నమయింది స్వాములందర్నీ బస్సు ఎక్కించుకుని వెళ్లిపోయింది. నేను, సీతా ఇంటిదారిపట్టాము. సీత సంతోషం చెప్పడానికి వీలులేకుండా వుంది. తన బ్రతుకంతా మారిపోయినట్టుగానే భావిస్తోంది.

* * * *

" ఆంటీ ..... అమ్మకు జరమొచ్చింది..... నిన్ను రమ్మనింది అమ్మ" సీత కొడుకువచ్చి చెప్పాడు.

'ఎప్పట్నుంచి' అంటూనే తలుపు అడ్డంవేసేసి సీత వాళ్లింటికి వెళ్ళాను. చేయిపట్టి చూద్దును కదా ! కాలిపోతోంది.

"డాక్టరు దగ్గరికి పోదాం పదా సీతా!" అన్నాను.

"వద్దులేక్కా! నీదగ్గర ఏవన్నా మాత్రలుంటే ఇయ్యి...... " అంది. ఇంటికొచ్చి హోమియోపతి మాత్రలుంటే పట్టుకెళ్ళాను.

"ఏం సీతా ఉట్టుపాట్న ఎట్లొచ్చిందీ జ్వరం ..... నిన్నటివరకూ బాగున్నావే ..... ఏమైనా భయపడ్డావా!" అంటూ అడిగేసరికి భోరున ఏడ్చేసింది.

"అవునక్కా! నిన్నరాత్రి పీడకల వచ్చింది........ కలలో నేనూ పిల్లలూ ఆయనకోసరం ఎదురుచూస్తూఉన్నాం... ఆయన నవ్వుతూ వస్తున్నాడు. మేము ఆనందపడిపోయినాం అంతలోనే భయంకరమైన మాంత్రికురాలు మాముందు ప్రత్యక్షమై పిల్లల్ని అగాధంలోకి తోసివేసింది. 'అమ్మానాన్న' అంటూ పిల్లల కేకలు వినిపిస్తుంటే ఆయన్ని మాంత్రికురాలు ఎత్తుకుపోయింది. నేను భరించలేక రైలుకిందపడ్డానంట... పిల్లలిద్దరూ దిక్కులేని వాళ్ళయిపోయినారంట!..... ఇంకా ఏమేమో కలలు వచ్చినాయి. అన్నీ గుర్తుకు లేవక్కా!" నాకు మెలకువ వచ్చేసరికి భయమేసింది. ఏడుపు ముంచుకొచ్చింది....." తెల్లారే దాకా ఏడుస్తూ ఉండిపోయినాను. అని చెబుతూ కళ్లల్లో నీళ్లుపెట్టుకుంది.

సీత అలా చెబుతోంటే నాకు ఏడుపొచ్చింది. "నీకు ఆందోళన వల్లే అట్లా కలలు వస్తాయిలే సీతా! దేవుణ్ని నమ్ముకున్నావు కదా! ధైర్యంగా ఉండు అంతా సవ్యంగానే జరుగుతుంది. లేనిపోనివి ఆలోచించి మనసు పాడుచేసుకోవాకు!" అంటూ నచ్చచెప్పివచ్చాను. ఇంటికొచ్చాక నా మనసు నెమ్మదిగాలేదు. సీత గురించే ఆలోచనలు. సీత భర్త శబరిమల నించి వస్తున్నట్టే బస్సు దిగేసి ఆ ఉంచుకున్నామె దగ్గరికి పోతే సీత ఏ అఘాయిత్యం చేసుకుంటుందో అనుకుంటూ ఉంటే నా గుండె ఝుళ్ళుమంటోంది. 'అట్ల జరగనీయద్దు స్వామి!" అయ్యప్పా ! ఆ అమాయకురాల్ని పిల్లల్నీ నీవేకాపాడు తండ్రి !" అంటూ మనసులోనే మొక్కుకున్నాను.

* * * *

ఆ వేళ ఆదివారం ......

మా వారికి కాఫీ ఇచ్చాను. అప్పుడే నాలుగ్గంటలయిందే". అంటూనే కాఫీ అందుకున్నారు. నిద్రబోయి లేచినందువల్ల ఆయనకళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"సీత కొడుకేనా ఆ అబ్బాయి" అన్నాడు. వరండాలో మావాడితో ఆడుకుంటూ ఉన్న వారిని చూసి అడిగారు.

"అవును" అన్నాను నేనూ కాఫీ తాగుతూ

"వాళ్ళనాన్న వచ్చినాడా శబరిమలనించీ!"

"ఊహూ! రాలేదు ..... ఇన్నాళ్ళు పడుతుందా ......." అప్పుడే 10రోజులయింది. అతను రాలేదని సీత దిగులుపడుతూ ఉంది. ఆ పిల్లని చూస్తుంటే నాకే భయమేస్తోంది. నిన్నటి వరకూ ఒకటే జ్వరం ఈ రోజు బాగుంది."

"టమోటాలు రెండు రూపాయలకు కేజీ!" అంటూ బండివాడి కేకతో కాఫీ గబగబ తాగేసి బయటికొచ్చేశాను. అప్పటికే టమోటాల బండివాడు అల్లంత దూరంలో వెళ్ళిపోతున్నాడు. ఎందుకో సీత ఇంటివేపు చూశాను. సీత వాకిట్లో కూచుని ఎదురు

**గుండెకు సంబంధించిన వ్యాధుల గురించి పాఠకులు అడిగే ప్రశ్నలకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డా॥ వై.వి. రావుగారు (విజయవాడ) సమాధానాలిస్తారు. పాఠకులు తమ ప్రశ్నల్ని ప్రతినెలా 15వ తారీఖులోపు 'ఆహ్వానం' కార్యాలయానికి పంపవల్సిందిగా మనవి.**

**- ఎడిటర్**

చూస్తూవుంది. నాకు చాలా బాధ నిపించింది. 'సీత ఆశని నిరాశ చేయకు స్వామి' అనుకున్నాను.

'సీతా! ఒంట్లో బాగుందా'? అడిగాను.

'బాగుందక్కా! మా ఆయన ఇంకారాలేదు! అంది.

అంతలోనే ఓ కుర్రాడు సైకిల్లో వచ్చి సీత ఇంటిముందు ఆగాడు. 'వదినా! అన్నయ్య వచ్చి రెండురోజులయింది! " వాళ్ళింట్లో ఉండాడు" అని చెప్పాడా కుర్రాడు. పిచ్చిదానిలా ఆ కుర్రాడివైపు చూసింది. మొహానికి కొంగుకప్పుకొని ఏడ్చేసింది.

నేను దగ్గరకు వెళ్లి ఓదార్చు దామనుకునేంతలో కళ్ళుతుడుచుకుని లేచి నిలుచుంది. 'అక్కా! ఆయన వచ్చినాడంట. పిల్లోడు వచ్చిచెప్పినాడు..... దాని దగ్గర వున్నాడంట ...... ఏడుపుగొంతుతో చెప్పేసి ఇంట్లోకి వెళ్ళిపోయింది. నేనున్నానని కూడా చూడకుండా తలుపువేసుకుంది. లోపల ఏం చేస్తోంది? తలుపు తట్టుదామా అనిపిస్తోంది. ఎవర్నయినా పిలుద్దామా అనిపించింది. గుట్టుగా ఉన్న సీతని రచ్చకీడ్చినట్లు అవుతుందేమో! ఇంట్లో కొచ్చేశాను. బయటి గది కిటికీలోంచి చూస్తున్నాను.

అయిదు నిమిషాలలో తలుపు తీసుకుని బయటి కొచ్చింది అతి మామూలుగా ఏమీ జరగని దానిలా ఉంది. హారిని కేకేసి పిల్చింది. మా వరండాలోంచి వాడు పరిగెత్తుకుంటూ వెళ్ళాడు. మరెక్కడినించో రెండో కొడుకు తల్లిని చేరుకున్నాడు. ఇంటికి తాళమేసింది. అంతలోనే అటు వేపుగా వస్తున్న ఆటోని పిలిచింది. అందులో వెళ్ళిపోయారు ముగ్గురూ.

రెండురోజులయింది. వేసిన తాళం వేసినట్టే ఉంది. సీత ఏమయింది? పిల్లల్తో సహా ఆత్మహత్యాప్రయత్నం చేయలేదు కదా! ఇంకెప్పుడూ ఇక్కడికి రాదా ఎన్ని ప్రశ్నలు నాబుర్రలో గింగిర్లు కొడుతున్నాయి.

మూడోరోజు సాయంత్రం సీత పిల్లలతో ఇల్లు చేరుకుంది. సీత అమ్మకూడా తోడు వచ్చినట్టుంది. వెంటనే నా దగ్గరికొచ్చింది. "ఎందుకంత హడావిడిగా వెళ్ళి పోయినావు సీతా!" అన్నాను. బయటిగదిలో చాపపైన ఇద్దరం కూచున్నాం.

"ఏమోనక్కా నాకేం జ్ఞాపకం లేదు..... ఆటో ఎక్కి 'దాని' ఇంటికి పోయినాను. ఆయన్ని ఆ యింట్లో చూసేసరికి నా మతి పోయింది. ఇంత చలిలో, ఎంతో నిష్ఠతో అందరూ హాయిగా పండుకునే వేళలో నేను చలికి వణుక్కుంటూ చన్నీళ్ళస్నానాలు చేసి ఎంతో భక్తితో పూజలు చేస్తే ఆఖరికి నాకేంమిగిలిందక్కా? పూజలు నావి. పుణ్యం దానిదీ. ఇంకా మారుతాడు ఇంకా మారుతాడని దేవుళ్ళకి మొక్కి, పూజలు చేసీ చేసీ నా ప్రాణం విసిగిపోయింది. ఊరికే అన్నారా పెద్దలు పుణ్యం కొద్దీ పురుషుడని నా అదృష్టం బాగలేదు నారాతని ఏ దేవుడూ మార్చలేడు. అతని అలవాట్లని దేవుడే క్షమించనపుడు నేనెందుకు క్షమించాలి! అందుకే నక్కా! విడాకులు తీసుకోవాలనుకుంటున్నాను. సగం జీతం భరణంగా రాయించుకొంటాను. నిజానికి అతని డబ్బు నాకు అవసరం లేదు. కానీ జీతం మొత్తం అతనికే ఉంటే దానితో హాయిగా ఉంటాడు. ఇంక ఆ మనిషి మొగం చూడకూడదనుకున్నానక్కా అతని నీడలో నా పిల్లలు పెరగ కూడదు...... అందుకేనక్కా! ఈ సారి ఇంత గట్టి నిర్ణయం తీసుకున్నాను. నీ సహాయం నాకు కావాలక్కా!" అంటూ కాసేపు మౌనంగా ఉండిపోయింది.

నేను సీతనోటినించీ వస్తున్న మాటలు విని దిమ్మెరపోయి చూస్తున్నాను. "ఏం సహాయం సీతా!" అన్నాను. అప్రయత్నంగా.

"మీ ఆయనకు తెలిసిన ఏ ఆఫీసులో నన్నా చిన్న ఉద్యోగమిప్పించమనక్కా! ఆఖరికి కసవు ఊడ్చేదయినా సరే! ఎట్లయినా సరే నువ్వే చెప్పి సాయం చేస్తే, నేను నా పిల్లలూ ఎట్లో బతుక్కుంటాము".

"సరేలే సీతా! ఆయనతోనూ చెప్తాను. నాకు తెలిసిన వాళ్ళు రెండు కాన్వెంటు స్కూళ్ళుపెట్టారు. నువ్వు ఇంటరు పాసయినావుకదా ఎక్కడో ఒకచోట తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది. నువ్వేమీ దిగులు పెట్టుకోవద్దు !" అన్నాను.

"అమ్మయ్య ఎంత ధైర్యమొచ్చిందక్కా!" అంటూలేచి నిలబడింది.

సీత కన్నుల్లో కొత్త వెలుగు కనిపించింది. ●

